ఆర్‌బిఐ/2006-07/220

ఆర్‌పిసిడి.సిఒ.ఆర్‌ఆర్‌బి.బిసి నెం/39/03.05.33(ఇ)/2006-07

అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు (ఆర్.ఆర్.బిలకు),

ఆర్యా,

## చెక్కులను స్వీకృతికి నిర్దేశించిన పెట్టె ఏర్పాటు సదుపాయం
## మరియు చెక్కులను పొందినట్లుగా రశీదు పొందే సౌకర్యం

భారతీయ రిజర్వు బ్యాంకు/బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మెన్‌కు చాలా బ్యాంకుల శాఖల వారు, చెక్కులను కౌంటర్లలో స్వీకరించడం లేదని, సదరు చెక్కులను, చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టెలోనే వేయవలసిందిగా వినియోగదారులను ఒత్తిడి చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి.

2. ఈ విషయంలో వినియోగదారులను వారు సమర్పించే చెక్కులను స్వీకృతికై నిర్దేశించిన పెట్టెలోనే వేయవలసిందిగా ఒత్తిడి చేయరాదని బ్యాంకులకు సూచనలను జారీచేయబడినవి. మరియు ఈ చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టె ఏర్పాటు సౌకర్యం వినియోగదారులకు అందుబాటులో ఉంచిన సందర్భాలలో, చెక్కుల స్వీకృతికి సంబంధించిన గుర్తింపు రశీదును జారీ చేసే సదుపాయం కూడా వారికి, అందుబాటులో ఉంచాలి. కౌంటర్లలో చెక్కులను స్వీకృతికై సమర్పించే వినియోగదారులకు, వారు కోరినపుడు గుర్తింపు రశీదును ఇవ్వటానికి ఏ శాఖ కూడా నిరాకరించరాదు.

3. చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టెలను కొత్తగా ఏర్పాటు చేసిన సందర్భాలలో, వినియోగదారులకు వారికి కల్పించిన చెక్కుల స్వీకృతికై నిర్దేశించిన పెట్టెలో చెక్కులను వదలి వెళ్లే సౌకర్యం ఏర్పాటు లేదా, కౌంటర్లలో వీటిని స్వీకృతికై సమర్పించటం, ఈ రెండు సదుపాయాల కల్పన గురించిన అవగాహన వారికి కల్పించాలి. ఈ విధంగా సమాచారాన్ని తెలియజేయడం వల్ల, వినియోగదారులు ఈ రెండింటిలో వారికి నచ్చిన పద్ధతిని అనుసరించడానికి వీలు కల్పించినట్లు అవుతుంది. కాబట్టి బ్యాంకులలో చెక్కుల స్వీకృతికై ఏర్పాటు చేసిన పెట్టె పైనే

**'వినియోగదారులు చెక్కులను స్వీకృతికై కౌంటర్లలో సమర్పించి, సంబంధిత రశీదును పే-ఇన్-స్లిప్పులపై పొందవచ్చును.'**

పై సందేశాన్ని ఇంగ్లీషు, హిందీ మరియు సంబంధిత ప్రాంతీయ భాషలలో లభించబడాలి

4. దయచేసి ఈ సర్క్యులర్ అందినట్లుగా సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి తెలియజేయండి.

మీ విశ్వాస పాత్రుడు

(జి. శ్రీనివాసన్)

ఛీఫ్ జనరల్ మేనేజర్